తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్
DAILY REPORT

ఎడిటర్: బక్క రవీందర్

ఆదివారం 04, ఆగస్టు 2024

## సమస్య ఏదైనా

దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707



## సోమాలియాలో ఉగ్రదాడి: 32 మంది మృతి

- హెూటల్ పై ఆత్మాహుతి దాడి
- చెల్లాచెదురుగా మృతదేహాలు
- కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన భద్రతా బలగాలు



2

మధ్యప్రాచ్యంలో భారీగా యుద్ధ నౌకలు, విమానాలు మోహరిస్తున్న

## అమెరికా.. తీవ్ర ఉద్రిక్తత

- హమాస్ చీఫ్ హత్యకు ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిక నేపథ్యంలో ఉద్రిక్తతలు
- ఈ ప్రాంతంలోని పౌరులు, ఇజ్రాయెల్ రక్షణకు అదనపు బలగాలను మోహరించేందుకు అమెరికా నిర్ణయం



2



2లో

## వాయనాడ్‌లో సకాలంలో వంతెన నిర్మించిన మహిళా సైనిక అధికారిణి బృందం

- ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ చేస్తున్న పనులపై దారుణ విమర్శలు..
- ఒకరిపై ఒకరు సవాళ్లు ప్రతి సవాళ్లు...!
- సభంతా నిప్పులు చెలరేగుతుంది..!
- మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి నే టార్గెట్ చేసి మరీ ప్రశ్నలు..!
- కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని హరీష్ రావు కౌంటర్..!
- జాబ్ క్యాలెండర్‌ను ఒక జోక్ క్యాలెండర్ అని ఎద్దేవా..!

# వాడి వేడిగా అసెంబ్లీ..!

**తెలంగాణ బ్యూరో, ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ సమావేశాలు చాలా వాడి వేడిగా జరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ చేస్తున్న పనులపై దారుణంగా విమర్శలు చేస్తున్నారు. ఈ విధంగా ఒకరిపై ఒకరు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటూ సభంతా నిప్పులు చెలరేగుతుంది. అలాంటి ఈ తరుణంలో మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసి మరీ ప్రశ్నలు సంధిస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని, రైతులకు దారుణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసినటువంటి జాబ్ క్యాలెండర్ పై కూడా మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు సంధించారు.





జాబ్ క్యాలెండర్ కాదని ఒక జోక్ క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విద్యార్థులను దారుణంగా మోసం చేస్తుందని, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ 8 నెలలు గడిచినా ఒక్క నోటిఫికేషన్ రిలీజ్ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెబుతున్నారు తప్ప దానిపై సీఎం గారు సంతకం పెట్టకుండానే ప్రకటించారని తెలిపారు. ఈ విధంగా నిరుద్యోగులను మోసం చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పై చర్చ పెట్టాలి. మేము చర్చకు సిద్ధం మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికీ 2లక్షల ఉద్యోగాలు లేవు నిరుద్యోగ భృతి లేదు అన్నారు. అంతేకాకుండా రేవంత్ రెడ్డి ఒక గన్మెన్ లేకుండా ఉస్మానియా యూనివర్సిటీ అశోక్ నగర్ ఏరియాలోకి రాగలరా అంటూ సవాలు విసిరారు. మీరు ఉద్యోగాలు ఇస్తున్నామని చెబుతున్నారు. ఒకవేళ నిరుద్యోగులు మిమ్మల్ని నమ్మితే మీరు ఎలాంటి భయం లేకుండా గన్ మేన్స్ లేకుండా అశోక్ నగర్ కి రావాలంటూ సవాల్ విసిరారు. కనీసం సభా మర్యాదలు పాటించడం లేదని, మహిళా ఎమ్మెల్యేలపై కూడా దారుణంగా విరుచుకుపడుతున్నారని ప్రతిపక్షాల మైక్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల ఉద్యోగాల గురించి అడిగితే మాపై కేసులు పెడుతూ ట్రోలింగ్ చేస్తారా అన్నారు. నిరుద్యోగ యువకులను కాంగ్రెస్ దగా చేస్తోందని శాసనసభ చరిత్రలో ఇది బ్లాక్ డే అంటూ కౌరవ సభగా మారిందని అన్నారు.

## రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం



- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- అన్నపూర్ణమ్మ పేట అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి: ఎమ్మెల్యే గోరంట్ల
- విశాఖ వెళ్లే రైళ్లు అందుబాటులో ఉంచాలి: ఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**రాజమండ్రి:** రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. శనివారం నాడు రాజమండ్రిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రైల్వే డీఆర్ఎం నరేంద్ర పాటిల్ పాల్గొన్నారు. రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ) వ్యాఖ్యానించారు. శనివారం నాడు రాజమండ్రిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు

మిగతా 2లో

విశాఖ, విజయవాడ రూట్‌లో

## పలు రైళ్లు మళ్లింపు



- భారీగా రైళ్ల రూట్లలో మార్పులు - మారిన షెడ్యూల్ చూసుకోవాలని రైల్వే అధికారుల సూచన
- కడప - విశాఖ తిరుమల రద్దు.. - ఎపి సూపర్ ఫాస్ట్ దారి మళ్లింపు
- గోదావరికి తప్పని మార్పులు - విజయవాడ కాకుండా రాయనపాడులోనే హాల్టులు

**విజయవాడ:** విశాఖపట్నం విజయవాడ డివిజన్లోని న్యూ వెస్ట్ భీమవరం , విజయవాడ మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో విశాఖపట్నం జంక్షన్ నుండి కొన్ని రైళ్ళను ఆరు రోజులపాటు పూర్తిగా రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే నేడు ప్రకటించింది. అంతేకాదు మరికొన్ని రైళ్ళను దారి మళ్ళిస్తున్నట్టు పేర్కొంది. మూడవ రైల్వే లైన్ పనుల కారణంగా విశాఖపట్నం నుండి కడప వెళ్లే తిరుమల ఎక్స్ప్రెస్, ఆగస్టు 5వ తేదీ నుండి పదవ తేదీ వరకు కడప నుండి విశాఖపట్నం వెళ్లే తిరుమల ఎక్స్ప్రెస్ ఆరవ తేదీ నుండి 11వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఒక రైళ్ళ దారి మళ్లింపు

మిగతా 2లో

## ఇక ఏపీలో విద్యుత్తు బస్సులు



**చిత్తూరు :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో కోలాహల పండుగ వాతావరణం నెలకొందని రాష్ట్ర రవాణా యువజన క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. చిత్తూరు ఆర్డీసీ బస్ డిపోలో 17 నూతన ఆర్డీసీ సర్వీసులను నేడు మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైనదని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత సుమారు 1400 బస్సులు ఏపీఎస్ఆర్టీసీ పరిధిలోకి వచ్చాయన్నారు. సుమారు 400 బస్సులు రోడ్ల మీదకి

మిగతా 2లో

## కేరళకు భారీ సాయం ప్రకటించిన కర్ణాటక

- వాయనాడ్ బాధితులకు 100 ఇళ్లు నిర్మించిస్తామన్న సీఎం సిద్ధరామయ్య
- 'ఎక్స్' వేదికగా ప్రకటన
- ఇప్పటికే పలువురు ప్రముఖులు కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు



2

- సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బేష్..
- నిషేధిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం
- మట్కా, పేకాట వంటివి జిల్లాలో ఉండటానికి వీలులేదు..
- నూతన చట్టాల గురించి అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి..
- డైల్-100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలి:
- ఐ.జి. వి.సత్యనారాయణ

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన

## మల్టీ జోన్-2 ఐ.జి.పి.

8




హిమాచల్‌ప్రదేశ్‌లో

## క్లౌడ్‌బరస్ట్

- వరదలో కొట్టుకుపోయిన గ్రామం
- వరదలకు తుడిచిపెట్టుకుపోయిన సమేజ్ గ్రామం
- అక్కడ మిగిలింది కేవలం ఒక్క ఇల్లు మాత్రమే
- మేఘ విస్ఫోటనంతో జల విలయం
- మెరుపు వరదలతో 53 గల్లంతు
- 60 ఇళ్లు కొట్టుకుపోయి ఉంటాయని అంచనా
- వెల్లడించిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు



2లో

## ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

2లో

# విశాఖ, విజయవాడ రూట్‌లో పలు రైళ్లు మళ్లింపు

వివరాలలోకి వెళితే మొత్తం ఏడు జతల రైళ్ళను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్ళించినట్టు పేర్కొంది.

**ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ దారి మళ్లింపు**

విశాఖపట్నం నుండి న్యూఢిల్లీ వెళ్లే ఆంధ్రప్రదేశ్ ఎస్ఎఫ్ ఎక్స్ప్రెస్ నిడదవోలు, గుడివాడ, రాయనపాడు మీదుగా ప్రయాణం చేస్తుంది. తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ స్టాప్లను తాకకుండా ఈ రైలు మళ్లింపు కొనసాగుతుంది. రామవరప్పాడు తాత్కాలిక స్టాప్. న్యూఢిల్లీ నుండి విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ఎక్స్ప్రెస్ న్యూఢిల్లీ నుంచి వచ్చే రైలు కూడా ఇదే మళ్లించిన మార్గంలో నడవనుంది. నేటి నుంచి పదవ తేదీ వరకు ఈ రైళ్ల దారి మళ్ళింపు కొనసాగుతుంది.

**గోదావరి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ దారి మళ్లింపు**

విశాఖపట్నం నుండి హైదరాబాద్ గోదావరి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ఏలూరు విజయవాడ మీదుగా నడుస్తుంది కానీ రైల్వే లైన్ కమిషన్ పనుల నేపథ్యంలో నిడదవోలు గుడివాడ రాయనపాడు మీదుగా రామవరప్పాడు స్టాప్ లో ఆగి తిరిగి కొనసాగుతుంది. నేటి నుంచి ఆగస్టు 11వ తేదీ వరకు ఈ రైలు దారి మళ్లింపు కొనసాగుతుంది.

**లోకమాన్య తిలక్ ఎల్టీటీ ఎక్స్ ప్రెస్ దారి మళ్లింపు**

ఇక విశాఖపట్నం నుండి లోకమాన్య తిలక్ ఎల్టిటి ఎక్స్ప్రెస్ రామవరప్పాడు విజయవాడ రాయలపాడు మీదుగా ప్రయాణం చేయాల్సి ఉండగా ఇది రామవరప్పాడు రాయలపాడు మీదుగా వెళుతుంది. విజయవాడ స్టేషన్‌ను ఇది దాటవేసి నడుస్తుంది తాత్కాలికంగా రామవరపాడులో ఆగుతుంది పదవ తేదీ వరకు ఈ దారి మళ్లింపు కొనసాగుతుంది.

**గరీబ్ రథ్ దారి మళ్లింపు**

సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్ కూడా విజయవాడ స్టేషన్లో ఆగకుండా రాయనపాడు గుణదల మీదుగా వెళుతుంది. ఇది నేటి నుంచి 10వ తేదీ వరకు ఈ మార్గంలో నడుస్తుంది. విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్ కూడా మళ్లించిన మార్గంలోని కొనసాగుతుంది.

**గాంధీ ధామ్, సాయినగర్ షిరిడీ రైళ్ళు దారి మళ్లింపు**

విశాఖపట్నం- గాంధీధామ్ వెళ్లే వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, గాంధీధామ్- విశాఖపట్నం తిరుగు రైలు కూడా విజయవాడ స్టేషన్ లో ఆగకుండా గుణదల రాయలపాడు మీదుగా సాగుతుంది. సాయినగర్ షిరిడి వెళ్లే విశాఖపట్నం సాయి నగర్ షిరిడి ఎక్స్ప్రెస్, విశాఖపట్నం నుండి సాయి నగర్ షిరిడి వెళ్లే రైలు కూడా విజయవాడ స్టేషన్లో ఆగకుండా రాయనపాడు గుణదల మీదుగా సాగుతుంది. ఇది 9వరకు మళ్లించిన మార్గంలో నడుస్తుంది.

**స్వర్ణజయంతి ఎక్స్ ప్రెస్ దారి మళ్లింపు**

విశాఖపట్నం నుండి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే స్వర్ణజయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ విజయవాడ స్టేషన్లో ఆగకుండా గుణదల రాయనపాడు మీదుగా నడుస్తుంది. ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఈ రైలు దారి మళ్లింపు కొనసాగుతుంది. హజరత్ నిజాముద్దీన్ నుండి విశాఖపట్నం వచ్చే స్వర్ణజయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ కూడా మళ్లించిన మార్గంలోనే నడుస్తుంది ఇది నాలుగవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు మళ్లించిన మార్గంలో కొనసాగుతుంది.

**నాగపూర్ డివిజన్ లోనూ..**

నాగపూర్ డివిజన్‌లో ఇంటర్‌లాకింగ్ పనుల దృష్ట్యా పలు రైళ్లను విజయవాడ, బలార్ష, నాగ్‌పూర్ మీదగా దారి మళ్లిస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

రైలు నంబరు 12807/12808 విశాఖపట్నం-హజ్రత్ నిజాముద్దీన్ (ఆగస్టు 6, 10, 11, 12, 13, 14, 15, 18 తేదీల్లో), 22815/22816 ఎర్నాకుళం-బిలాస్‌పూర్ (ఆగస్టు 12, 14 తేదీల్లో), 22847/22848 ఎల్‌టీటీ ముంబయి-విశాఖపట్నం(ఆగస్టు 18,20 తేదీల్లో).

రైలు నంబరు 12771/12772 సికింద్రాబాద్-రాయ్‌పూర్ (ఆగస్టు 7, 8, 14, 15 తేదీల్లో), 12767/12768 నాందేడ్-సంత్రాగచి (ఆగస్టు 12,14 తేదీల్లో) పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో క్లౌడ్‌బరస్ట్

**హిమాచల్ ప్రదేశ్:** హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల విలయం సృష్టించిన 'మేఘ విస్ఫోటనం' (క్లౌడ్ బరస్ట్) ఒక గ్రామాన్ని సమూలంగా తుడిచిపెట్టేసింది. మెరుపు వరదల్లో సమేజ్ అనే గ్రామం మొత్తం కొట్టుకుపోయింది. కేవలం ఒకే ఒక్క ఇల్లు మాత్రమే మిగిలి ఉంది. హృదయాన్ని కలచివేసే ఈ విషాద ఉదంతాన్ని అదే గ్రామానికి చెందిన అనితా దేవి వివరించింది. బుధవారం రాత్రి తమ కుటుంబ సభ్యులంతా నిద్రిస్తున్న సమయంలో పెద్ద శబ్దం వచ్చిందని, తమ ఇల్లు కదిలిపోయిందని ఆమె చెప్పింది. తాము బయటకు వెళ్లి చూడగా ఊరు మొత్తం కొట్టుకుపోయిందని విలపించింది. వెంటనే గ్రామంలోని భగవతి కాళీ మాత ఆలయానికి పరిగెత్తుకెళ్లి రాత్రంతా అక్కడే గడిపామని చెప్పింది. వర్షం విధ్వంసం నుంచి తమ ఇల్లు మాత్రమే బయటపడిందని, కానీ, ఇంట్లోని వస్తువులన్నీ కళ్ల ముందే కొట్టుకుపోయాయని చెప్పింది. ఇప్పుడు తాము ఎవరితో కలిసి జీవించాలో తెలియడంలేదని కన్నీరు పెట్టింది.

సమేజ్ గ్రామానికే చెందిన బక్షి రామ్ అనే వృద్ధుడు కన్నీటి పర్యంతమవుతూ తన బాధ వెల్లడించాడు. "నా కుటుంబానికి చెందిన దాదాపు 14 నుంచి 15 మంది వరదలో కొట్టుకుపోయారు. రాంపూర్ అనే ఊరిలో ఉన్న నాకు తెల్లవారుజామున వరదలకు సంబంధించిన సమాచారం అందింది. ఆ సమయంలో వెళ్లలేక 4 గంటలకు గ్రామానికి వచ్చాను. నాకు ఆప్యాయతను పంచే కుటుంబ సభ్యుల కోసం ప్రస్తుతం వెతుకుతున్నా. ఎవరైనా ప్రాణాలతో బతికి ఉంటారేమోనన్న ఆశతో ఎదురుచూస్తున్నా" అని ఆ పెద్దాయన కన్నీళ్లు పెట్టుకున్నారు. కాగా, డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం.. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఏర్పడిన మెరుపు వరదల ప్రభావంతో హిమాచల్ ప్రదేశ్‌లోని కులు, మండి, సిమ్లా ప్రాంతాల్లో మొత్తం 53 మంది తప్పిపోయారని తేల్చారు. ఇందులో కేవలం ఆరుగురి మృతదేహాలను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. ఇక వరదల కారణంగా 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని, పలు గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా వెల్లడించారు.అతి స్వల్ప సమయంలో భారీ వర్షాలు కురవడాన్నే మేఘాల విస్ఫోటనం లేదా క్లౌడ్‌బరస్ట్‌గా పిలుస్తారు. 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో గంటకు 10 సెంటీమీటర్ల (100మి.మీ) వర్షపాతం నమోదవుతుంది. ఒక్కోసారిగా ఊహించని స్థాయిలో కురిసే ఈ భారీ వర్షాలు మెరుపు వరదలకు దారితీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల విలయం సృష్టించిన 'మేఘ విస్ఫోటనం' (క్లౌడ్ బరస్ట్) ఒక గ్రామాన్ని సమూలంగా తుడిచిపెట్టేసింది. మెరుపు వరదలలో సమేజ్ అనే గ్రామం మొత్తం కొట్టుకుపోయింది. కేవలం ఒకే ఒక్క ఇల్లు మాత్రమే మిగిలివుంది. హృదయాన్ని కలచివేసే ఈ విషాద ఉదంతాన్ని అదే గ్రామానికి చెందిన అనితా దేవి అనే మహిళ తెలిపింది. తమ కుటుంబ సభ్యులందరం నిద్రిస్తున్న సమయంలో పెద్ద శబ్దం వచ్చిందని, తమ ఇల్లు కదిలిపోయిందని ఆమె చెప్పింది. తాము బయటకు వెళ్లి చూడగా ఊరు మొత్తం కొట్టుకుపోయిందని ఆమె విలపించింది. వెంటనే గ్రామంలోని భగవతి కాళీ మాత ఆలయానికి పరిగెత్తుకెళ్లి రాత్రంతా అక్కడే గడిపామని ఆమె భావోద్వేగంతో చెప్పింది. వర్షం విధ్వంసం నుంచి తమ ఇల్లు మాత్రమే బయటపడిందని, కానీ ఇంట్లోని వస్తువులన్నీ కళ్ల ముందే కొట్టుకుపోయాయని వాపోయారు. ఇప్పుడు తాము ఎవరితో కలిసి జీవించాలో తెలియడంలేదని కన్నీరు పెట్టింది.

సమేజ్ గ్రామానికే చెందిన బక్షి రామ్ అనే వృద్ధుడు కన్నీటి పర్యంతమవుతూ తన బాధను పంచుకున్నాడు. "నా కుటుంబానికి చెందిన దాదాపు 14 నుంచి 15 మంది వరదలో కొట్టుకుపోయారు. రాంపూర్ అనే ఊరిలో ఉన్న నాకు తెల్లవారుజామున 2 గంటల సమయంలో వరదలకు సంబంధించిన సమాచారం అందింది. ఆ సమయంలో వెళ్లలేక తెల్లవారుజామున 4 గంటలకు గ్రామానికి వచ్చాను. నాకు ఆప్యాయతను పంచే కుటుంబ సభ్యుల కోసం ప్రస్తుతం వెతుకుతున్నాను. ఎవరైనా ప్రాణాలతో బతికి ఉంటారేమోనన్న ఆశతో ఎదురుచూస్తున్నాను" అని ఆ పెద్దాయన కన్నీళ్లు పెట్టుకున్నారు. కాగా డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం.. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఏర్పడిన మెరుపు వరదల ప్రభావంతో హిమాచల్ ప్రదేశ్‌లోని కులు, మండి, సిమ్లా ప్రాంతాలలో మొత్తం 53 మంది తప్పిపోయారని శనివారం నాటికి తేల్చారు. ఇందులో కేవలం ఆరుగురి మృతదేహాలను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. ఇక వరదల కారణంగా 60కిపైగా ఇళ్లు కొట్టుకుపోయాయని, పలు గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా వెల్లడించారు. కాగా అతి స్వల్ప సమయంలో భారీ వర్షాలు కురవడాన్నే మేఘాల విస్ఫోటనం లేదా క్లౌడ్‌బరస్ట్‌గా పిలుస్తారు. 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో గంటకు 10 సెం.మీ (100మి.మీ) వర్షపాతం నమోదవుతుంది. ఒక్కోసారిగా ఊహించని స్థాయిలో కురిసే ఈ భారీ వర్షాలు మెరుపు వరదలకు దారితీస్తాయి.

# ఇక ఏపీలో విద్యుత్తు బస్సులు

వచ్చాయన్నారు. ఏ ఉద్దేశ్యంతో ఏపీఎస్ఆర్టీసీ ని స్థాపించారో గత అయిదేళ్ల నిర్వీర్యమైన సంస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ సక్రమంగా ప్రజలకు అందే విధంగా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఇక. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ముఖ్యంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అతి త్వరలోనే మహిళలకు ఒక శుభవార్త చెబుతామని తెలిపారు. వచ్చే అయిదేళ్లల్లో ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎలక్ట్రిసిటీతో నడిచే బస్సులను తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు ఎం ఎల్ ఏ లు గురజాల జగన్ మోహన్, కె.మురళి మోహన్, నగర మేయర్ అముద, జేసి పి.శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఆర్ టి సి ఆర్ఎం జితేంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# కోదాడ ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో సమీక్ష



**కోదాడ ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** ఈ నెల 5వ తేదిన కోదాడ పట్టణం లోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో విద్యా వైద్య ఆర్ అండ్ బి ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో పౌర సరఫరాలు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించే సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు కార్యాచరణ నివేదికలు సిద్ధం చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ఆదేశించారు. శనివారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయా శాఖల్లో నెలకొని ఉన్న సమస్యలు పెండింగ్ లో ఉన్న పనులు ప్రస్తుతం జరుగుతున్న పనితీరు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాల్లో అధికారులు నివేదికలతో మంత్రి సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశానికి గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ సూర్యనారాయణ నీలు సువర్ణ రేఖ సతీష్ తాసిల్దార్ సాయి గౌడ ఎంఈఓ సలీం షరీఫ్ ఏ ఈ హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

**- ధరణి సమస్యల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ**





**సంగారెడ్డి ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ (www.ccla.telangana.gov.in) ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. సలహాలు, సూచనలను ఈ మెయిల్ (%తీశీతీ2024-తీవజవ్‌వశ్రీుఅస్త్రుఞ.స్త్రశీజ.ఱఅ%) ద్వారా తెలుపవచ్చని సూచించారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు.


అనంతరం ఆయా మండలాల తహశీల్దార్లకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారం పది రోజుల్లోపు క్లియర్ చేయాలని గడువు విధించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి వెంటదివెంట పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్లో ఉన్న వాటిని ముందుగా పరిశీలన జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు.


కాగా, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న అర్జీలను ఆయా శాఖలకు బదిలీ చేయడం జరుగుతోందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని కలెక్టర్ తహసీల్దార్లకు సూచించారు. అర్జీల పరిష్కారానికి చేపట్టిన చర్యలను తెలియజేస్తూ ఆన్లైన్ లో అప్లోడ్ చేసే సమయంలో వివిధ అంశాలను సవివరంగా పేర్కొనాలని అన్నారు. ఏదైనా అర్జీని తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను సహేతుకంగా పొందుపర్చాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ మాధురి , సంబంధిత అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం

గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రైల్వే డీఆర్ఎం నరేంద్ర పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ... తూర్పు రైల్వే స్టేషన్ వైపు అభివృద్ధి చేసేలా చర్చించామని అన్నారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేలా నిర్ణయించామని తెలిపారు. కేశవరం దగ్గర ఆర్ వోబీ ఏర్పాటు చేశామని చెప్పారు. అనపర్తిలో జన్మభూమి హాల్ట్ ఉంటుందని వెల్లడించారు. అనపర్తిలో త్వరలోనే పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని అన్నారు. జనవరి 2027 కల్లా పనులు పూర్తి చేయాలని నిర్ణయించామని అన్నారు. తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డును విస్తరణ చేయాలని నిర్ణయించామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు. అన్నపూర్ణమ్మ పేట అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తున్నామని చెప్పారు. హేవలాక్ వంతెన పర్యాటక రంగంగా అభివృద్ధిచేస్తామని వివరించారు. అనపర్తి ఉదయం 10 నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు విశాఖ వెళ్లే రైళ్లు అందుబాటులో ఉంచాలని కోరామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బిక్కవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు.

# ప్రముఖ నృత్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత





**హైదారాబాద్, ఆగస్టు 03( డైలీ రిపోర్ట్) :** ప్రముఖ నృత్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూశారు. అనారోగ్యంతో ఢిల్లీ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచారు. యామినీ కృష్ణమూర్తి భరతనాట్యం, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచారు. యామినీ కృష్ణమూర్తి చిత్తూరు జిల్లా మదనపల్లిలో 1940 డిసెంబర్ 20న జన్మించారు. నాట్యకళలో ఆమె దేశ, విదేశాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం పొందిన యామినీ.. 1957లో తన తొలి నృత్య ప్రదర్శన ఇచ్చారు. అప్పటి నుంచి దేశవిదేశాల్లో వేలాది ప్రదర్శనలిచ్చి పేరు ప్రఖ్యాతలు పొందారు. ఆమెకు భారత ప్రభుత్వం1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ అవార్డులతో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డులతో గౌరవించింది. గతంలో టీటీడీ ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. ఢిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువతకు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు. యామినీ కృష్ణమూర్తి మృతి పట్ల భారత రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ సహా వివిధ రంగాల ప్రముఖులంతా తమ సంతాపాన్ని తెలుపుతున్నారు.

# నిరుద్యోగులకు వరం జాబ్ క్యాలెండర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్

**- సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం**




**కొత్తగూడెం ,ఆగస్టు 03 ( డైలీ రిపోర్ట్) :** రాష్ట్ర ప్రభుత్వం జ్యాబ్‌క్యాలెండర్‌విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ భద్రాద్రి జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద నిరుద్యోగులతో కలిసి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులకు ఒక వరమన్నారు. ప్రభుత్వ ప్రకటనతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయని తెలిపారు. పదేండ్ల కాలంలో ఒక్క జాబ్‌క్యాలెండర్ విడుదల చేయలేని అసమర్థ బీఆర్ఎస్ నేతలు విమర్శలకు దిగడం చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని ఆఖరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను దొడ్డిదారిలో అమ్ముకున్న బిఆర్ఎస్ నాయకులకు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేదన్న విషయం వారి మాటల ద్వారా స్పష్టమవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు జినుగు అరుణ్, తాళ్ల రాజేష్, లావుడియా గౌతమ్, షేక్ షాను, మాలిక్ దీపక్, మోహిన్, విక్రం, కందాల విజయ్ కుమార్, రాచకొండ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

**- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.**

**- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్**



**కొత్తగూడెం ,ఆగస్టు3 (డైలీ రిపోర్ట్) :** భద్రాచలం:పట్టణంలోని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ రూల్స్ మరియు డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించాము.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఏస్.మధు ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని తెలిపారు.చాలావరకు రోడ్డు ప్రమాదాలు అతివేగం ట్రాఫిక్ నియమాలు పాటించుట పోవడంతో జరుగుతున్నాయని తెలిపారు.చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి ముఖ్య కారణం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లు నడిపే వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోకపోవడం వలన మరణాల సంఖ్య పెరుగుతుందని తెలిపారు.కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా హెల్మెట్ , సీటు బెల్ట్ ధరించాలని వాహనదారులను కోరారు. అలాగే చిన్నపిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా ఉండాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్ అంధకారంగా మారే అవకాశం ఉందని విద్యార్థులు మారకతవ్యారకు దూరంగా ఉండాలని తెలిపారు.ప్రతి ఒక్కరు కూడా క్రమశిక్షణతో బాధ్యతయుతంగా ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ రామకృష్ణ , రమేష్ కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.వెంకటేశ్వరావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఆనంద బాబు అధ్యాపకులు సుధాకర్ రెడ్డి,%+%.బాలకృష్ణ, తోట, జయప్రసాద్ , మాన్సింగ్ సామాజిక కార్యకర్త కొప్పుల .మురలి తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణమాదిగ ఉద్యమ ఫలితమే ఎస్సీ వర్గీకరణ'

**- ముప్పై ఏళ్లుగా చేసిన నిరంతర పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ**

**- ఎమ్మార్పీఎస్ ఓడిఎఫ్ ఉద్యోగులు**



**సంగారెడ్డి ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ అమరుల పోరాటాల త్యాగ ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు అని ఎంఆర్పీఎస్ ఓడియాఫ్ ఉద్యోగులు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రం లో ఎమ్మార్పీఎస్ నాయకులందరూ, ప్రజలు స్వాగతిస్తున్నందన్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఆయుధ కర్మాగారం ఎద్దుమైలారం లో ఎమ్మార్పీఎస్ ఓడిఎఫ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్సరాలుగా మాదిగలు అలుపెరుగకుండా చేసిన పోరాటాన్ని సుప్రీంకోర్టు గుర్తించి వర్గీకరణ పై అనుకూలంగా తీర్పు ఇచ్చారన్నారు. ఈ తీర్పు మాదిగల తలరాతను మారుస్తుందనీ... వర్గీకరణకు మద్దతు ఇచ్చిన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేసేందుకు కృషి చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనియమన్నారు. వర్గీకరణ చేయాలని కోరుతూ గతంలో కేంద్రాన్ని ప్రభుత్వపరంగా లేఖ రాసిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఓడియాఫ్ ప్రెసిడెంట్ బీ. ఎస్సయ్య, సెక్రెటరీ దశరథ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో తాహసిల్దార్




**పెద్దపల్లి, ఆగస్టు 03 (డైలీ రిపోర్ట్):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో అవినీతి రెవెన్యూ అధికారులను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని తహసి ల్దార్ కార్యాలయంలో మందమర్రికి చెందిన కాదం తిరుపతి, అనే రైతు నుండి కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహిద్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు దాసరి విష్ణు, డ్రైవర్ అంజాద్ లు పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పందిళ్ళ గ్రామ శివారు లోని సర్వే నంబర్ 645/అ లో 28 గుంటల భూమి కాదం మల్లయ్య పేరిట అన్ని ధ్రువపత్రాలు ఉన్నా కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడడంతో వివాదం నెలకొంది. పెండింగ్ మోటేషన్ కోసం ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మల్లయ్య కుమారుడు తిరుపతి తిరిగిన రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంతో జిల్లా అధికారు లను కలవగా గత నెల 23న మోటేషన్ పూర్తయింది.గతంలో పలుమార్లు వీఆర్ ఏ మల్లేశం కుమారుడు విష్ణు కు ఫోన్ పే ద్వారా 15 వేల రూపాయలను తీసుకున్నారని, మరికొంత నగదు కావాలని తిరుపతిని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేయగా ఏసీబీ అధికారులను సంప్రదించారని తెలిపారు.

ఈ మేరకు శనివారం తిరుపతి నుండి నగదు తీసుకుంటుండగా తాసిల్దార్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు విష్ణు, డ్రైవర్ అంజాద్ లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తనిఖీల్లో ఏసీబీ డిఎస్పి రమణమూర్తి, సిఐ కృష్ణకుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య ప్రోటోకాల్ రగడ







**మహబూబ్ నగర్, ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** కాంగ్రెస్ , బీజేపీ నేతల మధ్య ప్రోటోకాల్ రగడ తో ఘర్షణ వాతావరణం నెలకొంది.శనివారం మక్తల్ నియోజకవర్గం లోని నర్వ మండల కేంద్రం లో కొత్తగా నిర్మించిన వ్యవసాయపరపతి సంఘం భవన ప్రారంభోత్సవం కార్యక్రమాని ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభోత్సవ శిలాపలకం పై బీజేపీ ఎమ్మెల్సీ వైవీన్ రెడ్డి పేరులేకపోవడం, మండల కాంగ్రెస్ అధ్యక్షుని పేరు ఉండడంతో ఎంపీ అరుణ,బీజేపీ నాయకులు ఎమ్మెల్యే శ్రీహరి నిలదీశారు.ఒక ఎమ్మెల్సీ పేరు లేకుండా, పార్టీ మండల అధ్యక్షుని పేరు ఉండడం ఇదేమి సంస్కృతి అని అరుణ మండిపడ్డారు. దీంతో బీజేపీ నాయకులు కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.ఇరు పార్టీ ల నాయకుల, కార్యకర్తలమధ్య మాటల యుద్ధం జరిగింది. అధికార పార్టీ నేతలు చెప్పినంత మాత్రాన ఎమ్మెల్సీ పేరు పెట్టారా అని అరుణ సంబందిత అధికారులపై మండిపడ్డారు. ఎమ్మెల్యే శ్రీహరి కల్పించుకుని గొడవ ను సద్దుమణిగించారు. అనంతరం అరుణ కాంగ్రెస్ ఎమ్మెల్యే పై ఆగ్రహం చెంది భవన ప్రారంభోత్సవం లో పాల్గొనకుండా వెళ్లిపోయారు.

# రాష్ట్ర యువత అధ్యక్షులుగా నర్రా మధు కుమార్ నియామకం

- సంఘం బలోపేతం కోసం కృషి చేయాలి
- తెలుగు రాష్ట్రాల్లోని ఎమ్మెల్యే ఎంపీలు రాజీనామా చేయాలి
- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహ్మాయ్య



**రంగారెడ్డి , ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** తెలంగాణ మాల మహానాడు యువత రాష్ట్ర అధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా బి హెచ్ ఈ ఎల్ కు చెందిన నర్ర మధు కుమార్ ను నియమించి నియామక పత్రం అందజేసిన తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహ్మయ్య. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహ్మయ్య మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని ప్రభుత్వాలకు అధికారం ఇస్తూ తీర్పు ఇవ్వడాన్ని తెలంగాణ మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. ఐదు మందితో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని తేల్చి చెప్పినప్పటికీ కూడా మనువాద రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ దళితులను విచ్చిన్నం చేయడానికి కుట్రపూరితంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఏడు మందితో కూడిన ధర్మాసనం సుప్రీంకోర్టు జడ్జిలతో కుమ్మక్కై రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పు ఇప్పించారని మండిపడ్డారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తామన్నారు. యువత మౌనం దేశానికే ప్రమాదం కాబట్టి మాల యువత పెద్ద ఎత్తున ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, రాజ్యాంగ రక్షణకు, మాలల హక్కుల కోసం కలిసి రావాలన్నారు. సంఘం బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో యువత కమిటీలు వేసి సంఘం బలోపేతం చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ ఈ అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా మాల ఎంపీలు మాల ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మేము చేసే పోరాటానికి మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలుగు రాష్ట్రాల్లోని ప్రజాప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆగస్టు 9న జరిగే మాలల మహాధర్నా పెద్ద ఎత్తున యువత తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర యువత అధ్యక్షులుగా నియమితులైన నర్ర మధు కుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహ్మయ్య కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చీమల దారి నాగేశ్వరరావు కి నా ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

నా మీద మరింత బాధ్యత పెరిగిందని తెలంగాణ రాష్ట్ర మాల యువతను జాగృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా మాల యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి మాలల హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చీమలధారి నాగేశ్వరరావు, బైండ్ల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ కాలనీలో జనరల్ నిధులతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన







**బొల్లారం, ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బాలాజీ నగర్ కాలనీలో మున్సిపల్ జనరల్ నిధులతో ఏర్పాటు చేస్తున్న నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసారు.స్థానిక వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా రాణి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఇంజనీరింగ్ సెక్షన్ ప్రశాంత్ మున్సిపల్ అధికారులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం




**గుడివాడ, ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు నందు జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమంలో రెండో రోజున నిర్వహిస్తున్న రాధా రంగా మిత్రమండలి గుడివాడ నియోజకవర్గం కార్యదర్శి బొల్లా కింగ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాధా రంగా మిత్రమండలి రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మరియు జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ పేదల కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఇది పేదలకు ఒక వరం లాంటి కార్యక్రమాన్ని 500 రూపాయలు చెల్లించిన వారికి పవన్ కళ్యాణ్ కొంత వేసి వారి కుటుంబ సభ్యులకి ఎవరైనా ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబ సభ్యులకు ఆధారంగా ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకి అంద చేయటం జరుగుతుంది. అంగవైకల్యం వారికి రెండు లక్షల 50 వేలు ఇవ్వటం జరుగుతుంది తక్షణ సాయం 50,000 అందివ్వడం కూడా జరుగుతుంది కావున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా బుల్లెట్ ధర్మారావు కోరారు. మరియు ఇలాంటి కార్యక్రమాన్ని గుడ్లవల్లేరు సెంటర్లో ఏర్పాటు చేసిన బొల్లా కింగుని అభినందించారు.

# రాళ్లకత్వ గ్రామంలో క్రషర్స్ క్వారీల అనుమతులను వెంటనే రద్దు చేయాలి

**గ్రామ శివారు నుండి క్రషర్ క్వారీ పనులు తక్షణమే నిలిపి వేయాలి**







**సంగారెడ్డి , ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సోలక్పల్లి రెవెన్యూ రాళ్లకత్వ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 286 భూమిలో రాళ్లకత్వ గ్రామానికి పెద్ద చెరువుకు సమీపంలో ఏర్పాటు చేస్తున్న కంకర క్వారీ క్రషర్ల ల నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు సమిష్టిగా మండల తాహశీల్దార్, ఆర్.డి.ఓ. ఇరిగేషన్, డి. ఈ., ఈ.ఈ. కి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ సంబంధిత, అధికారులకు గత రెండు రోజులుగా ఫిర్యాదు చేయడం జరిగింది. క్రషర్ క్వారీలకు అనుమతులు ఇచ్చిన స్థలంలోనే మొండికుంట తో పాటు రైతుల అసైన్ పొలాలు రాళ్లకత్వ పెద్ద చెరువుకు వర్షం నీరు వచ్చే కాలువలు దళితులకు గతంలో కేటాయించిన ఇళ్ల స్థలం అసైన్ పొలాలు గతంలో ప్రభుత్వం నిర్మించిన చెక్ డ్యామ్ ఉన్నాయని వాటికి సంబంధిత ఆధారిత పేపర్లను, ప్రస్తుతం కొనసాగుతున్న క్వారీలా బ్లాస్టింగ్ క్రషర్ వల్ల జరిగిన ప్రమాదాలు నష్టాలకు సంబంధించిన పేపర్లను గతంలో సోలక్పల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 286, ఊట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 829లో నూతన మైనింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకించిన దానిపై సంబంధించిన పేపర్లను ఈ విషయమై ఆయా శాఖలలో పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయాలను గుర్తు చేస్తూ మొత్తం 40 పేజీల మెమోరండం ఇచ్చి స్థానిక ప్రజల డిమాండ్ మేరకు అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం పునరాలోచన చేసి చుట్టుపక్కల చెరువులను కుంటలను తోటలను రైతు పొలాలను చుట్టుపక్క గ్రామాల ప్రజలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ఉన్నత శాఖల అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మా గ్రామం నుండి క్రషర్స్ క్వారీలను తొలగించి అనుమతులు రద్దు చేయాలని లేనియెడల అన్ని గ్రామాలను ఐక్యం చేసి ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం ఏదైనా అవాంఛనీయ సంఘటన ఏర్పడితే దానికి పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంగారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు బాధ్యత వహించాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆది రామకృష్ణ, జింక రవి, శ్రీనివాస్ మహేష్ ,అమీర్, బాలు, నవీన్, గణేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



**గార్ల , ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన గార్ల మండలం, గండితండ గ్రామానికి చెందిన జి. సుమన్ కు ఎంఎల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.19,500/- చెక్ సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సిఐటీయు ఖమ్మం జిల్లా నాయకులు, రెడ్ స్టార్ బ్లడ్ డోనార్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండల్ రావు బాధితులకు అందజేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**మందమర్రి, ఆగస్టు 03 (డైలీ రిపోర్ట్) :** మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్నేహితుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదని అన్నారు.అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం అమ్మా, నాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు, అన్న మొదలైన బంధాలు ఉంటాయి స్నేహితులను మాత్రం మనమే ఎంచుకుంటాము అని పేర్కొన్నారు.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారని తెలిపారు.వీరిని చైర్మన్ మల్లెంపల్లి శ్రీధర్, శ్రీవిద్య, ఎ.జి.ఎమ్ యం.రాజు అభినందించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ ఇలియాజ్ ,సి బ్యాచ్ ఇంచార్జి సంపత్,ప్రైమరీ ఇంచార్జి సునీత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**చిగురుమామిడి, ఆగస్టు 03( డైలీ రిపోర్ట్) :** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయిని నరేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు, మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడమే ప్రభుత్వం ముఖ్య లక్ష్యం





## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ,ఆగస్టు 03 (డైలీ రిపోర్ట్) :** రైతును రాజును చేయడమే ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల పరిధిలోని పాలేరు రిజర్వాయర్ పాత కాలువ ఆయకట్టుకు సాగు నీరు విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టి సుమారు 31 వేల కోట్ల రూపాయలను రైతులకి ఈనాటికీ ప్రభుత్వం రుణమాఫీ చేయబోతుందని,దేశంలో ఏ రాష్ట్రంలోనూ నెల 15 రోజుల్లో ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేసిన ప్రభుత్వం లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే, చేయాలనే తాపత్రయం ఉంటే అసాధ్యాన్ని కూడా సాధ్యం చెయ్యొచ్చు అని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందన్నారు. నేడు రాష్ట్రం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉందని, గత ప్రభుత్వం చేసిన అప్పుల భారన్ని తెలంగాణ ప్రజలతో పాటు నేటి ప్రభుత్వంపై పెనుభారం పెట్టిందని అన్నారు.

గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటవ తారీకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రోజుకు సుమారు 16, 17 గంటలు కష్టపడి ఇచ్చిన వాగ్దానాలు అన్నింటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో రైతులు మెచ్చుకునే విధంగా ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందన్నారు. ధరణి పోర్టల్ పై అసెంబ్లీలో ప్రస్తావిస్తే బీఆర్ఎస్ పార్టీ అది అద్భుతంగా ఉందని పేర్కొన్నారని తెలిపారు. వారికి తెలియని విషయం ఏంటంటే వారి ఓటమికి ప్రధాన కారణం ధరణి అని విమర్శించారు. దేశంలోని సుమారు 18 రాష్ట్రాల్లో ఉండే రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో ఉన్న మంచిని అన్నిటిని సేకరించి రోల్ మోడల్ గా దాన్ని తెలంగాణ రైతాంగానికి తీసుకురాబోతున్నామన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి చీఫ్ మినిస్టర్, చీఫ్ సెక్రటరీ మాత్రమే నాలుగు గోడల మధ్య చట్టాన్ని రూపొందించే వారని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికీ తెలిసే విధంగా కవులు, కళాకారులు, మేధావులు చివరికి గ్రామాల్లో ఉండే రైతన్న అభిప్రాయాలను సహితం సేకరించి కొత్త చట్టాన్ని రూపొందిస్తామన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కృష్ణ పరీవాహక ప్రాంతాల ప్రాజెక్టులన్నీ నిండిన సందర్భంగా పాలేరు రిజర్వాయర్ నుండి పాత కాలువ ఆయకట్టుకు నిటిని విడుదల, భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ కూడా ప్రారంభించి రైతన్నలకు సమృద్ధిగా నిరందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, ఆర్డీఓ,ఇరిగేషన్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-2 ఐ.జి.పి.
















**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 03 (డైలీ రిపోర్ట్) :** శనివారం నాడు మల్టీ జోన్-2 ఐ.జి వి.సత్యనారాయణ . జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కార్యాలయ ఆవరణ, పోలీసు పరేడ్ గ్రౌండ్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ నూతనంగా ప్రారంభించిన సైబర్ ల్యాబ్, పోలీసు క్యాంటీన్ మరియు వాటర్ ప్లాంట్ గురించి, జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, రోడ్డు ప్రమాదాల నిర్వరణకు తీసుకున్నటువంటి చర్యల గురించి ఐ.జి. వివరించారు.

అనంతరం ఐ.జి. పోలీసు అధికారులతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన పొరుగు రాష్ట్రాల నుండి ఎక్కువ అక్రమ రవాణా జరగటానికి అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా గుండా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.

జిల్లాలో మట్కా, గంజాయి, పేకాట వంటి నిషేధిత ఆటలు ఆడడానికి వెలులేదని, ఎవరైనా మట్కా నిర్వహిస్తున్నట్లు గాని, గంజాయి పండించినా, అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని, మట్కా, పేకాట ఆడుతున్నట్లుగాని గుర్తించినట్లయితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు. జిల్లాలో ఎవరైన పై చర్యలకు పాల్పడితే సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడనని అన్నారు.

ప్రధానంగా రోడ్డు ప్రమాదాల గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు, అల్మాస్ లైట్స్ ఏర్పాటు చేయడం, అదేవిధంగా బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అనుక్షణం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డయల్-100 కాల్స్ విషయంలో బ్లూకోర్ట్ సిబ్బంది త్వరితగతిన స్పందించాలని, అతి తక్కువ కాల వ్యవధిలో నేర స్థలాన్ని చేరుకున్నట్లైతే నేరం యొక్క గ్రావిటీని తగ్గించవచ్చు అని, నేరం జరగకుండ ఆపవచ్చు అన్నారు. అధికారులు సిబ్బంది పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సత్: ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఫిర్యాది సమస్యను ఓపికగా విని, వారి సమస్య పరిష్కారం దిశగా సూచనలు చేయాలన్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐ.జి. మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 356 మందిపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని, గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలకు ఏర్పాటు చేసిన S-Nab ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కొరకు చేపట్టిన మై ఆటో సేఫ్ కార్యక్రమం మంచి కార్యక్రమం అని, పరిశ్రమల రక్షణ, ఉద్యోగుల రక్షనార్థమై SSSC ( సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ చేస్తున్న కృషి, జిల్లా యంత్రాంగం పనితీరు వలన రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా ముందు వరుసలో నిలిచిందని, సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బేష్ అన్నారు.జిల్లా ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు కలిసి నేరాలకు పాల్పడినట్లైతే ఆర్గనైజ్డ్ క్రైమ్‌గా పరిగణించి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సమాచారం తెలిసినట్లైతే S-Nab నెంబర్: 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**సదాశివపేట ,ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** విద్యార్థులు, యువకులు డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని సదాశివపేట పట్టణ సీఐ మహేష్ గౌడ్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు.

సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి అనిల్, కళాశాల ప్రిన్సిపాల్ బాల్ రాజ్ పాల్గొన్నారు.

# నకిలీ నోట్ల ముఠా సభ్యుల అరెస్టు





**జగిత్యాల ,ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** జగిత్యాల, నిర్మల్ జిల్లాకు చెందిన ఆరుగురు నకిలీ నోట్ల ముఠా సభ్యులను పట్టుకొని అరెస్టు చేసినట్లు డిఎస్పీ ఉమామహేశ్వరరావు శనివారం తెలిపారు. తాళ్ల ధర్మారానికి చెందిన సంజీవ్, జగిత్యాలకు చెందిన శివకుమార్, నిర్మల్ జిల్లాకు చెందిన మగ్గిడి కిషన్, కలకుంట్ల గంగారం, మల్లయ్య, అశోక్లను పట్టుకొని వారి వద్ద నుంచి 1 కారు, 1 బైకు, 6 సెల్ఫోన్లు, రూ. 7 లక్షల నకిలీ నోట్లు, రూ. 5050 నగదు పట్టుకుని సీజ్ చేశామన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు







**బయ్యారం,ఆగస్టు 03(డైలీ రిపోర్ట్) :** ఎస్ ఎఫ్ ఐ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం జూనియర్ , ఇస్లాపురం ఆశ్రమ పాఠశాలలో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ ,రహీం,మహేష్,నవీన్ పాల్గొన్నారు.

# రాంగ్ రూట్‌లో దూసుకొచ్చి బైకును ఢీకొట్టిన కారు.. చిన్నారి మృతి



**హైదరాబాద్:** గోల్కొండలోని ఇబ్రహీం బాగ్‌లో కారు బీభత్సం సృష్టించింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన కారు.. మోటారు సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న చిన్నారి తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఆమె తల్లిదండ్రులకు కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కారులో మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. కారులో ఉన్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన గోల్కొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.